పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

కేంద్రమంత్రి రాందాస్ అతెవాలెకు వినతి పత్రం ఇస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రతినిధులు

రామంతాపూర్/మల్లాపూర్, డిసెంబర్ 20 : ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి.. దానికి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ శాఖ అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం బుధవారం ఢిల్లీలోని సఫ్దర్ గంజ్ రోడ్ నం. 11లో సామాజిక న్యాయశాఖ కేంద్ర మంత్రి రాందాస్ అత్‌వాలెను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ.. మాదిగల విశ్వరూప మహాసభకు వచ్చిన ప్రధాన మంత్రి మోదీ మాట ఇచ్చారని.. 59 కులాలకు సమ న్యాయం జరిగేలా లక్షలాది మంది ప్రజల సమక్షంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. ఈ శీతాకాల సమావేశంలో పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలన్నారు. సమితి సభ్యులు శంకర్, శ్రీనివాస్, చిన్న బాబు, యాదగిరి, మల్లెపోగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి తులసమ్మ చారిటబుల్ ట్రస్ట్ కృషి హర్షణీయం

పాండిచ్చేరి, తిరునల్లార్ దర్భారన్యేశ్వరా దేవస్థానంలో శని ఫేయర్సి ఫెస్టివల్ వేడుకల్లో భాగంగా భక్తులకు అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ తదితరులు

చర్లపల్లి, డిసెంబర్ 20 : పేదల సంక్షేమానికి తులసమ్మ చారిటబుల్ ట్రస్ట్ కృషి హర్షణీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ అన్నారు. ఈసీఐఎల్ చౌరస్తాలోని సోలీస్ కంటి వైద్యశాల చైర్మన్, తులసమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నందనం పాటి రామాంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన శని ఫేయర్సి ఫెస్టివల్ వేడుకల్లో భాగంగా లక్షన్నర మంది భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ లేబర్ కమిషనర్ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, వీహెచ్‌పీ ఇన్‌చార్జి రాఘవులు, పారిశ్రామిక వేత్తలు ముప్పవరపు సురేశ్‌బాబు, భరత్‌షా, సురేశ్, ప్రముఖ అడిటర్ శివరాం, హెల్త్ అడ్డా వైద్యశా ల ప్రతినిధి కోటేశ్వర్‌రావుతోపాటు సోలీస్ వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో అందుబాటులోకి వార్డు కార్యాలయం

ఉప్పల్, డిసెంబర్ 20 : వార్డు కార్యాలయ పనులు సత్వరం పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని నాచారం డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారంలో నిర్మిస్తున్న వార్డు కార్యాలయ పనులను బుధవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వార్డు కార్యాలయ పనులు పూర్తికావస్తున్నాయని, త్వరలోనే ప్రజల కు అందుబాటులోకి వస్తుందన్నారు. వార్డు కార్యాలయ అదనపు అంతస్తు ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయా లని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అన్ని వసతులు ఉండే విధంగా ప్రణాళికలు ఉండాలని కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేవిధంగా పనులు చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏఈ లిం గారావు, నేతలు సాయి జెన్ శేఖర్, భూపాల్‌రెడ్డి, తిరుపతి, రామకృష్ణ, కట్ట బుచ్చన్న, నర్సింగ్ రావు, సాయిబాబా, ప్రేమ్‌కుమార్, గణేశ్, సాయి, అనిల్ పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలి

రామంతాపూర్, డిసెంబర్ 20 : యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ అధికారులను ఆదేశించారు. బుధవారం చిలుకానగర్‌లో ఆమె పర్యటించారు. డివిజన్‌లోని బ్యాంక్‌కాలనీ ప్రధాన రహదారిలో బాక్స్ కల్వర్ట్ పనులను , ధర్మపురికాలనీ సీవరేజ్ పనులను త్వరితగతిన ప్రారంభించాలన్నారు. ముఖ్యంగా భూగర్భ డ్రైనేజీ ,అంతర్గత రోడ్లను గుర్తించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించమన్నారు. కొత్త పనుల కోసం అంచనాలను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ నిఖిల్‌రెడ్డి, ఏఈ రాజ్‌కుమార్, వాటర్‌వర్క్స్ మేనేజర్ సత్యనారాయణ, నాయకులు కొండల్‌రెడ్డి, జగన్, రామాంజనేయులు, శ్యామ్ బాలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు గుడి శర్మ అనూష్, సురేందర్‌గుప్తా పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యల పరిష్కారం

చర్లపల్లి, డిసెంబర్ 20 : చర్లపల్లి డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్నామని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని సాయినగర్, నాగార్జుననగర్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఏఈ స్వరూపతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, నాయకులు సారా వినోద్, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, విశ్వనాథం, కాలనీవాసులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును బుధవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కాప్రా, మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లకు చెందిన అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, గోల్డ్ మెడలిస్ట్ పోలగోని శ్రావణ్‌కుమార్‌గౌడ్, పోలెపాక అంజయ్య, ఎండీ ఆహ్మద్ జానీ – మల్లాపూర్, డిసెంబర్ 20

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శ్రమదానం

వెంకట్‌రెడ్డినగర్ ప్రభుత్వ పాఠశాలలో ఫర్నిచర్ రిపేర్ చేసిన సంఘం సభ్యులు

రామంతాపూర్, డిసెంబర్ 20 : హబ్సిగూడ డివిజన్, వెంకట్‌రెడ్డినగర్ ప్రభుత్వ పాథమిక పాఠశాలలో ఫెవికాల్ ఛాంపియన్ క్లబ్ చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో శ్రమదాన్ దివస్ సందర్భంగా కార్పెంటర్ వర్క్ చేశారు. కిటికీలు, తలుపులు, చిన్న రిపేర్లు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా ఎల్లాచారి మాట్లాడుతూ.. ఫెవికాల్ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా శ్రమదానం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మారెపు రవిచారి, కనకాచారి, రాజుచారి, రామకృష్ణ, రాఘవులుచారి, బ్రహ్మచారి, శ్రీకాంత్‌చారి, అనిల్‌చారి, సుధాకర్, చంద్రమోహన్, ధనుంజయ్, ప్రవీణ్, ఫెవికాల్ ఇన్‌చార్జి ఫిరోజ్,ఆకాశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

మల్లాపూర్, డిసెంబర్ 20 : మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీల్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఓల్డ్ మల్లాపూ ర్‌లోని సంజయ్ పార్క్ వద్ద జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జరుగుతున్నటువంటి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉచిత వైద్య శిబిరంలో చికిత్సలు చేస్తున్న వైద్యులు

మల్కాజిగిరి, డిసెంబర్ 20: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అల్వాల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌందర్యరేషన్ అన్నారు. బుధవారం అల్వాల్ సర్కిల్, వెంకటాపురం పోచమ్మ గుడి వద్ద అల్వాల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి.. రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ మాధురి, డాక్టర్ సరిత, దిలీప్‌కుమార్, సుదర్శన్‌రావు, కేశవరావు, రాజసింహారెడ్డి, భిక్షపతి, అశోక్‌రెడ్డి, రామచందర్, పద్మారావు, బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి, డిసెంబర్ 20: అల్వాల్ కానాజీగూడలోని మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకాలు, మహా పూర్ణాహుతి సేవలను ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి నిర్వహించారు. ప్రతి రోజు చిలకలగూడ చౌరస్తా, బంజారాహిల్స్‌లోని బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ వద్ద అన్న ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. భక్తులు గీతా ప్రియ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు..

అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం స్వామి వారిని సూర్యప్రభ వాహనంపై పురవీధుల లో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరేశం, వెంకటరామిరెడ్డి, శివరామకృష్ణ, సురేందర్‌రెడ్డి, రాము పాల్గొన్నారు. *– మల్కాజిగిరి, డిసెంబర్20*

సఫిల్‌గూడ చాణిక్యపురి కాలనీలోని అయ్యప్పస్వామి దేవాలయంలో నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆనంద్‌బాగ్‌లోని రమేశ్ ట్రేడర్స్ యజమాని రమేశ్, ప్రమీల దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాలను అందుకున్నారు. *– నేరేడ్‌మెట్, డిసెంబర్ 20*



టెంపుల్ అల్వాల్‌లో 18వ మహా పడిపూజను బుధవారం వేణు గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజలో గిరిగౌడ్ గురుస్వామి, శేఖర్ గురుస్వా మి, సీపీ శేఖర్ గురుస్వామి, శివగౌడ్ గురు స్వామి, పద్మారావు గురుస్వామి, బాలరాజు గురుస్వామి, మల్లేశ్ గురుస్వామి, నాగి స్వామి పాల్గొన్నారు. *–మల్కాజిగిరి, డిసెంబర్ 20*